పొదిలి, డిసెంబర్ 31: మాతృమూర్తి థెరీసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పొదిలిలో అనాథ పిల్లలకు ఎస్‌ఐ ఎస్ సుబ్బారావు చేతుల మీదగా బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ సుబ్బారావు మాట్లాడుతూ సొసైటీల ద్వారా పేదలకు చేయూత నివ్వడం ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా నాయకులు వాకా వెంకటరెడ్డి, ప్రముఖ న్యాయవాది ఎస్‌ఎం బాషా, ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్‌రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, వార్డు సభ్యులు ముల్లా జిలానీ పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

మార్కాపురం, డిసెంబర్ 31: ఐడియల్ యూత్ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో డియస్‌పి యన్.వి. రామాంజనేయులు చేతుల మీదుగా పేదలకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐ వైయం ఉపాధ్యక్షులు సికిందర్, జమాతె ఇ స్లామ్ హింద్ జిల్లా అధ్యక్షులు అష్రఫ్ అలి, పట్టణ అధ్యక్షులు సీలం, పట్టణ ఉపాధ్యక్షులు యూసఫ్ ఖాన్, పట్టణ

చంద్రన్న బీమా పంపిణీ

త్రిపురాంతకం, డిసెంబర్ 31: చంద్రన్న బీమాలో సభ్యుడైన జి.ఉమ్మడివరం గ్రామానికి చెందిన పల్లె కోటయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో వెలుగు ఆధ్వర్యంలో కోటయ్య భార్య సుబ్బమ్మకు రూ.5వేలను వెలుగు ఏపీఎం ఇందిర, బీమా మిత్ర గురవమ్మ అందజేశారు.













పులుల గణనలో మెళకువలు పాటించాలి



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న డీఎఫ్‌వో జయచంద్రారెడ్డి

పెద్ద దోర్నాల, డిసెంబర్ 31: పులుల గణన సక్రమంగా నిర్వహించేందుకు తగిన మెళకువలు పాటించాలని మార్కాపురం డీఎఫ్‌వో జయచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని చిన్నగుడిపాడు వద్ద వున్న ఆర్డీటీ సంస్థ ఆడిటోరియంలో పులుల గణనపై ప్రకాశం, గుంటూరు, కర్నూలు జిల్లాలకు చెందిన అటవీశాఖ క్షేత్ర స్థాయి సిబ్బందికి ఆదివారం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ డీఎఫ్‌వో మాట్లాడుతూ జనవరి 20వతేదీ నుంచి 28వ తేదీ వరకు నిర్వహించే పులుల గణన సక్రమంగా నిర్వహించాలన్నారు. ఇప్పటికే మూడు సార్లు గణన జరిగిందని, 2006లో 95 పులులు, 2010లో 72, 2014లో 68 పులులున్నట్లు గణాంకాలు తెలిపాయన్నారు. గణనలో ప్రధానంగా నీటి వనరులు ఉన్నచోట సంచరించే అవకాశం వుందని వాటి అడుగు జాడలను, విసర్జించే మలమూత్రాల ఆధారంగా గుర్తించాలన్నారు. గడ్డిపరకపై పడుకున్నట్లుండే ప్రాంతాలను పరిశీలించాలన్నారు. అవి నివాసముండే ప్రాంతాలను గుర్తుపెట్టుకునేందుకు పరిసర ప్రాంతాలలోని చెట్లపై కాళ్లతో పంజా గుర్తులు వేసుకుంటాయని, అదే సమయంలో ఎలుగుబంట్లు కూడా చెట్లపైకి పలు కారణాలతో ఎక్కేందుకు గోళ్ళతో గీకుతాయని అన్నారు. మంసాహార జంతువులను గుర్తించేందుకు, అందులో పులులను లెక్కించేందకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అటవీ ప్రాంతాల్లో నిశితంగా పరిశీలించాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రేంజి అధికారి కేసీ సునీల్‌కుమార్, డీఆర్వో ప్రసాద్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కిరాణా మర్చంట్స్ నూతన కార్యవర్గం

త్రిపురాంతకం, డిసెంబర్ 31: పట్టణ శ్రీ వాసవీ కిరాణా మర్చంట్స్ అసోషియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా ఇమ్మడిశెట్టి సుబ్బారావు, అధ్యక్షునిగా సూరె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా కందగట్ల నరసింహారావు, కార్యదర్శిగా గుండా బాలవెంకట సుబ్బయ్య, సంయుక్త కార్యదర్శిగా గ్రంధిశిల సునీల్‌కుమార్, కోశాదికారిగా వావిచర్ల లక్ష్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని కిరాణా దుకాణాల యజమానులు అభినందించారు.



జన్మభూమి-మాఊరు గ్రామసభలకు సిద్ధం



రంగులతో ముస్తాబైన తహసీల్దార్ కార్యాలయం

మార్కాపురం, డిసెంబర్ 31: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2వ తేదీ నుంచి నిర్వహించే జన్మభూమి - మా ఊరు గ్రామసభలు పట్టణంలోని 32 వార్డులలో 11వ తేదీ వరకు జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి 7 మంది అధికారుల బృందంతో 4 టీములను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. 2వ తేదీ జువ్విచెట్టు సెంటర్, ఏకలవ్య కాలనీ, మసీదు మెట్ల దగ్గర, 3న చెన్నకేశవ స్వామి గుడి, రాములవారిగుడి, అమ్మవారిశాల ఎదురుగా, 4న పెద్ద మసీదు వద్ద, ఆజాద్ స్కూల్, ఎస్సీబిసి కాలనీ, స్లేట్ వర్కర్స్ కాలనీ, 5న కొండారెడ్డి కాలనీ, ఆంజనేయ స్వామి గుడి వద్ద, అరుణోదయ స్కూల్ దగ్గర, 6న తోటవారివీధి, రామాలయం గుడి వద్ద, 7న సిఫాని ఫ్యాక్టరి సెంటర్, శ్రీనివాస హాలు వెనుక, సాయిబాబా గుడి వద్ద, 8న బాల సరస్వతి స్కూల్, పాండు రంగస్వామి గుడి, మున్సిపల్ ఆఫీస్ కాంపౌండు వద్ద, 9న రాఘవేంద్ర స్వామి గుడి, మగ్బుల్ బాష హాస్పటల్, రామాలయం గుడి వద్ద, 10న కనకయ్య ఫ్యాక్టరి, రామాలయం వద్ద, మసీదు ఎదురుగా, 11న డిష్ ఆంజనేయులు బజారు, విశ్వశాంతి స్కూల్, వకీలు సుబ్బారావు ఇంటి వద్ద కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు.

పొదిలి : పొదిలి మండలంలో జనవరి 2 నుంచి జన్మభూమి-మాఊరు గ్రామసభలు ప్రారంభం కానున్నట్లు ఎంపీడీవో పి.రత్నజ్యోతి, తహసీల్దార్ పి.విద్యాసాగరుడు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో, తహసీల్దార్ 2 బృందాలుగా ఏర్పడి గ్రామసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రోజు ఉదయం 10గంటలకు ఆయా పంచాయతీలలో గ్రామసభలు ప్రారంభమవుతాయని చెప్పారు. 2న ఏలూరు, ఉప్పలపాడు, 3న అక్కచెరువు, జువ్వలేరు, 4న ఓబులక్కపల్లి, మాదాలవారిపాలెం, 5న మూగచింతల, కొండాయపాలెం, 6న కంభాలపాడు, నందిపాలెం, 7న ఆముదాలపల్లి, తుమ్మగుంట, 8న ఈగలపాడు, పాములపాడు, 9న కుంచేపల్లి, మల్లవరం, 10న తలమళ్ళ, అన్నవరం, 11న సూదనగుంట, పొదిలిలో గ్రామసభలు జరుగుతాయన్నారు. గ్రామసభలలో సమస్యలపై ప్రజలు అర్జీలు అందజేయాలన్నారు. పంచాయితీ కార్యదర్శులు ఆయా గ్రామాలలో దండోరా వేయించాలన్నారు. గ్రామసభలలో సమస్యలు వినవించి పరిష్కరించుకోవాలని వారు కోరారు.

తహసీల్దార్ కార్యాలయానికి స్వచ్ఛ కళ

ఎర్రగొండపాలెం, డిసెంబర్ 31: స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయ భవనానికి గత10 రోజులు శుభ్రం చేసి రంగులు వేసి నూతన సంవత్సరవేడుకలకు సిద్ధం చేశామని తహసీల్దార్ ఎం. రత్నకుమారి తెలిపారు. పరిసరాలు శుభ్రం చేయించారు.



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

పొదిలి, డిసెంబర్ 31: త్వరగా ఉద్యోగాలు ఇచ్చి తమ కుటుంబాలను ఆదుకోవాలని 1998 డీఎస్సీ అభ్యర్థులు ఆదివారం స్థానిక విశ్వనాథపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.కొండారెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా నలుగుతున్న సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగాలు ఇచ్చేందుకు సుముఖం చూపడంపట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అభ్యర్థులు బి.మధుసూదన్‌రావు, రత్నకర్, షేక్ ఖాదర్‌బాషా, సుధీర్, కొండలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలకు సర్వం సిద్ధం

మార్కాపురం, డిసెంబర్ 31: మార్కాపురం పట్టణం, మండలంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. ఆదివారం పట్టణంలో వివిధ గ్రీటింగులు, చాక్లెట్లు, బెలూన్‌లు, అన్ని దుకాణాలు, స్వీట్ దుకాణాలు, యాపిల్ బండ్ల దుకాణాలు కొనుగోలు దారులతో కిటకిటలాడాయి. వివిధ ఆకారాలలో కేకులు కూడా సిద్ధం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా చర్చిలలో అర్ధరాత్రి వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యువత, విద్యార్థులు, వివిధ వ్యాపారస్తులు, ఉద్యోగులు నూతన సంవత్సరానికి ఆనందంగా స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం



మొక్కలు పంపిణీ చేస్తున్న కందుల

మార్కాపురం, డిసెంబర్ 31: పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసిన టేకు మొక్కలను ఆదివారం ఆయన పంపిణీ చేశారు. స్థానిక పూల సుబ్బయ్య కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ వక్కలగడ్డ మల్లికార్జున్ శివ శక్తి అధినేత, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శాసనాల వీరబ్రహ్మం, షెక్షావలి, బాదుల్లా, కాకర్ల శ్రీను, మలిపెద్ది సుబ్రమణ్యం పాల్గొన్నారు.

అవోపా నూతన కార్యవర్గం ఎన్నిక

మార్కాపురం, డిసెంబర్ 31: మార్కాపురం ఆవోపా నూతన కార్యవర్గాన్ని స్థానిక రాచపూడి పుల్లయ్య ట్రస్ట్ భవనంలో జరిగిన సమావేశంలో ఆదివారం ఎన్నుకున్నట్లు అధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన అధ్యక్షులుగా యస్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి సిహెచ్. లక్ష్మణరావు, కోశాధికారి వై. రామయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. వెంకట సుబ్బయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.



శింగరకొండలో భారీవృక్షం తొలగింపు యత్నం


ఓ అన్నదానసత్రం ముందు ఉన్న భారీ వృక్షాన్ని తొలగించేందుకు గాడి తవ్వుతున్న ఎక్స్‌కవేటర్

8 **అడ్డుకున్న అధికారులు**

అద్దంకి, డిసెంబర్ 31: శింగరకొండలో రోడ్డు విస్తరణ పేరుతో ఆర్‌అండ్‌బీ అధికారులు అవసరం లేకున్నా భారీవృక్షం కొమ్మలను నిలువునా నరికి వేశారు. దీంతో వందల సంవత్సరాల నాటి రావి చెట్టు మొదలు మాత్రమే మిగిలింది. ఈ నేపథ్యంలో సమీపంలో పునఃనిర్మాణం చేస్తున్న ఓ అన్నదాన సత్రం నిర్వాహకులు ఏకంగా సత్రం ముందు విశాలంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో భారీ వృక్షాన్ని పేకటివేళ్లతో తొలగించేందుకు సిద్ధమయ్యారు. ఆదివారం ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు చెట్టు తొలగింపు పనులను అడ్డుకున్నారు. అధికారులను గమనించిన సత్రం నిర్వాహకులు తాము చెట్టు తొలగించేందుకు కాదని, ఆ ప్రాంతం చదును చేసి అరుగు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని సమాధానం ఇవ్వడం ఆశ్యర్యానికి గురి చేసింది.

ఈ సందర్భంగా ఆర్ఐ విజయశేఖరరెడ్డి చెట్టు తొలగింపు పనులను నిలిపివేయించి భవిష్యత్తులో చెట్టు తొలగించేందుకు ప్రయత్నం చేస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సత్రం నిర్వాహకులను హెచ్చరించారు.

రాష్ట్ర అభివృద్ధికి ఎన్‌ఆర్‌ఐలు సహకరించాలి

8 **ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్**

బల్లికురవ, డిసెంబర్ 31: రాష్ట్ర విభజన తరువాత నూతనంగా ఏర్పాటు అయిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇతర దేశాల్లో ఉన్న తెలుగు వారు తమ వంతుగా సాయం అందించాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కోరారు. ఆదివారం టీడీపీ ఫోరం సింగపూర్ ఎన్‌ఆర్‌ఐల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్‌ఆర్‌ఐలు తాము చేస్తున్న కార్యక్రమాలు గురించి ఎమ్మెల్యేతో చర్చించారు.


టీడీపీ ఫోరం సింగపూర్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి

నూతన పరిశ్రమ ఏర్పాటు వల్ల ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు కార్మికులకు ఉపాధి కూడా లభిస్తుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఆదివారం బల్లికురవ మండలంలోని వేమవరం గ్రామంలో వేద గ్రానైట్ ఫ్యాక్టరీని ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలన్నారు. అధికంగా పరిశ్రమలు ఏర్పాటు జరిగితే అభివృద్ధి కూడా ఎక్కువగా జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షుడు చిట్టిపోతు మస్తానయ్య, ఎంపీటీసీ సభ్యుడు వడ్లమూడి అరవిందకుమార్, టీడీపీ మండల నాయకులు పావులూరి సత్యన్నారాయణ, మలినేని గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

అద్దంకి: ఏపీటీఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను, డైరీని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదివారం చిలకలూరిపేటలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రాధాకృష్ణమూర్తి, అధ్యక్ష, కార్యదర్శులు కుమారస్వామి, నాగరాజు, కె.రామయ్య, ఎ.వెంకటేశ్వర్లు, జె.రామారావు, ఎంవీ.సుబ్బారావు, పి.శంకరరావు, ఎస్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

అద్దంకి, డిసెంబర్ 31: నూతన సంవత్సర వేడుకలకు రాజకీయ నాయకులు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం అద్దంకిలోని ఆర్‌అండ్‌బీ బంగ్లా ఆవరణలో జరిగే వేడుకల్లో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరుకానున్నారు. ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి ఒంగోలులోని తన నివాసంలో జరిగే వేడుకల్లో పాల్గొననున్నారు. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన చెంచుగరటయ్య అద్దంకిలోని శ్రీనగర్ వద్ద పార్టీ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొననున్నారు.

తల్లిదండ్రును కోల్పోయిన చిన్నారులను ఎమ్మెల్యే పరామర్శ

సంతమాగులూరు, డిసెంబర్ 31 : తంగేడుమల్లి గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ శ్రీనివాసరావు, అతని భార్య రామాంజమ్మ ఇటీవల కోటప్పకొండ వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆదివారం అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తంగేడుమల్లిలోని ఆర్‌ఎంపీ శ్రీనివాసరావు కుటుంబసభ్యులను పరామర్శించారు. శ్రీనివాసరావు కుమార్తెలను ఉన్నత చదువులకు అవసరమయ్యే ఖర్చులను తానే ఆర్థికసహాయం చేస్తానని కుటుంబసభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, జడ్పీటీసీ దూపాటి మార్తమ్మ, సర్పంచ్ దూళిపాళ్ల సుశీల, మురళీకృష్ణ, దూపాటి ఏసోబు, ఏలూరి శ్రీనివాసరావు, చింతా రామారావు, తదితరులు పాల్గొన్నారు.

3న బూదవాడ పాఠశాలలో టాలెంట్ టెస్ట్

పంగులూరు, డిసెంబరు 31 : బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 3వ తేదీన పంగులూరు ఎస్‌బీఐ వారి సౌజన్యంతో మండల స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం ఐ.అనిత ఆదివారం తెలిపారు. 6 నుంచి 10వ తరగతి వరకు అన్ని సబ్జెక్టులకు సంబంధించి ఈ పోటీ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని ఆమె సూచించారు.

గోపాపురం రైతులకు త్వరలో పట్టాల పంపిణీ

సంతమాగులూరు, డిసెంబర్ 31 : సంతమాగులూరు మండలం గోపాపురం రెవెన్యూ పరిధిలో గల రైతులందరికీ త్వరలో పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని తహసీల్దార్ ఎస్వీ.సుధాకరరావు తెలిపారు. ఆదివారం ఏల్చూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అగ్రహారం భూముల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గత 100 ఏళ్లుగా గోపాపురం రైతులు పంటలు పండించుకుంటున్నా ఆ భూములపై ఎటువంటి హక్కులేక పోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అందించే రాయితీలను అందుకోలేక పోతున్నారని చెప్పారు. రైతులకు వీలైనంత త్వరగా పట్టాలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఆంజనేయులు, శివారెడ్డి, మంగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ సుధాకరరావు

సీపీఐ బలోపేతానికి నాయకులు కృషి చేయాలి

8 **జిల్లా కార్యదర్శి అరుణ**

మేదరమెట్ల, డిసెంబర్ 31: పార్టీ అభివృద్ధికి నూతనంగా ఏర్పడిన కమిటీలు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి అరుణ తెలిపారు. ఆదివారం పమిడిపాడులో కొరిశపాడు, జె.పంగులూరు మండలాల పార్టీ నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమానికి అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా రెండు మండలాల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొరిశపాడు మండల పార్టీ కార్యదర్శిగా కూనంనేని నాగార్జున ఎన్నికయ్యారు. ఈ కార్యమ్రంలో సీనియర్ నాయకులు గొల్లపూడి వెంకటేశ్వర్లు, రేగుల రవి, తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిలో మంచినీటి సరఫరా అస్తవ్యస్తం

8 **తరచూ మరమ్మతులకు గురవుతున్న మోటార్లు** 8 **కమీషన్‌ల కోసం పాత వాటివైపే మొగ్గు చూపుతున్న అధికారులు**

అద్దంకి, డిసెంబర్ 31: గుండ్లకమ్మ నదిలో పుష్కలంగా నీటి వనరులు ఉన్నా అద్దంకి పట్టణానికి నీటి సరఫరాకు మాత్రం అష్ట కష్టాలు పడాల్సి వస్తుంది. పాత మోటార్ల రిపేరు పేరుతో ప్రతి ఏటా రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారు. పాత మోటార్ల స్థానంలో కొత్త మోటార్లు ఏర్పాటు చేసినా మరమ్మతులకు వెచ్చించే వ్యయం కంటే తక్కువే అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే అధికారులు మాత్రం కొత్త మోటార్ల కొనుగోలు కంటే పాత మోటార్ల మరమ్మతులకే మొగ్గ చూపుతున్నారు. దీని వెనుక అసలు రహస్యం మాత్రం పాత మోటార్ల మరమ్మత్తులు జరిగితే తమకు పర్సంటేజ్‌లు వస్తాయన్న ఉద్దేశ్యంతోనే ఇలా చేస్తున్నట్లు తెలుస్తుంది.


దామావారిపాలెంలో పైపులైన్‌ల మరమ్మతుల కోసం తవ్విన గొయ్యి

పట్టణానికి మంచినీటి సరఫరా చేసేందుకు గుండ్లకమ్మ నది ఆధారంగా మూడు రక్షిత నీటి పథకాలు పనిచేస్తున్నాయి. వీటి ద్వారా ప్రతి రోజు 2.68 ఎంఎల్‌డి నీరు అద్దంకి పట్టణానికి సరఫరా అవుతున్నాయి. నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉన్న మంచినీటి పథకం ద్వారా కొద్ది ప్రాంతానికి మాత్రమే సరఫరా అవుతుండగా అత్యధిక ప్రాంతానికి రామ్‌నగర్, కాకానిపాలెం మంచినీటి పథకాల ద్వారా మంచినీటి సరఫరా జరుగుతుంది. వీటిలో కాకానిపాలెం మంచినీటి పథకానికి పంపింగ్ చేసే మోటార్లు తరచు మరమ్మతులకు గురవుతున్నాయి. ఒకసారి చెడిపోతే రెండు మూడు రోజులు పాటు నీటి సరఫరా నిలిచిపోతుంది. ఇలా నెలలో నాలుగైదు సార్లు జరుగుతుండటంతో మంచినీటి సరఫరాకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇక రామ్‌నగర్ మంచినీటి పథకంకు నీటి సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన పైపులైన్ తరచు చెడిపోతోంది. దీంతో ఆ ప్రాంతంలో కూడా నీటి సరఫరాకు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ప్రతి ఏడాది మోటార్లు, పైపులైన్ల మరమ్మతుల కోసం సరాసరిన రూ.4 లక్షల వరకు ఖర్చవుతున్నట్లు అధికారులు లెక్కలు చూపుతున్నారు. వీటిలో బాగు చేసేందుకు వెచ్చించేది కొంతయితే పర్సంటేజ్‌ల కింద తీసుకునేది మరికొంత ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పాత మోటార్ల స్థానంలో కొత్త మోటార్లు ఏర్పాటు చేస్తే మంచినీటి సరఫరా సాఫీగా జరిగే అవకాశం ఉంది.

హెచ్‌ఎం మోజేష్ సేవలు ఆదర్శనీయం

బల్లికురవ, డిసెంబర్ 31: వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయుడు మోజేష్ అని రిటైర్డ్ ఎంఈవో పాముల రెడ్డి అన్నారు. ఆదివారం బల్లికురవలో ఉప్పుమాగులూరు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసి చేసిన జంద్రాజుపల్లి మోజేష్‌కు సన్మాన కార్యక్రమంలో జరిగింది. ఈ సందర్భంగా యూటీఎఫ్ నేతలు మోజేష్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నేతలు ధూళిపాళ్ల శేషగిరి, అచ్యుత్ మోహన్, అడుగుల శ్రీనివాసరావు, గాలం వీరాంజనేయలు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలు

అద్దంకి, డిసెంబర్ 31: అద్దంకి వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఒంగోలులో మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా వెంకటేశ్వరరావులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కోటా శ్రీనివాసకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో..

అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇన్‌చార్జి బాచిన చెంచు గరటయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జ్యోతి హనుమంతరావు, గూడా శ్రీనివాసరెడ్డి, హనుమాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూర్‌బాషా, దూదేకుల యువజన సంఘం ఆధ్వర్యంలో..

అద్దంకి టౌన్: అద్దంకిలోని ముస్లిం షాదీఖానాలో ఆదివారం నూర్‌బాషా దూదేకుల యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర కార్యదర్శి అజీజ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.సుభాని, అహ్మద్, సైదులు, పెదలాలు, మహ్మద్ రఫీ, కొటికలపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజా సమస్యల పరిష్కారం కోరకు నిరంతరం పోరాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు డా॥ పాలపర్తి డేవిడ్ రాజు గారికి 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు



అవుకు వెంకటేశ్వర్లు B.Tech.,
ఎంపిటిసి, మద్దలకట్ట, పెద్దారవీడు(మం)

నూతన సంవత్సర శుభాకాంక్షలు

అభివృద్ధి ప్రదాత, నిరంతర ప్రజా సేవకుడు మా ప్రియతమ నాయకులు, ఎర్రగొండపాలెం శాసనసభ్యులు డా॥ పాలపర్తి డేవిడ్ రాజు గారికి 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు



కోనంగి పెద్ద పాలంకయ్య
టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి, కర్రోల, పెద్దారవీడు(మం)

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పోరాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎర్రగొండపాలెం శాసనసభ్యులు డా॥ పాలపర్తి డేవిడ్ రాజు గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు...



గుత్తా వెంకట నారాయణ
పిఎసియస్ అధ్యక్షులు, త్రిపురాంతకం



డా॥ పాలపర్తి డేవిడ్ రాజు గారు
శాసనసభ్యులు, ఎర్రగొండపాలెం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

నిరంతర ప్రజాసేవకులు, మా ప్రియతమ నాయకులు, ఎర్రగొండపాలెం శాసనసభ్యులు డా॥ పాలపర్తి డేవిడ్ రాజు గారికి 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు



కంచర్ల చిన్న తిరుపాలుగౌడ్
డీలర్, బద్వీడు, పెద్దారవీడు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

మా ప్రియతమ నాయకులు, పేదల పాలిట పెన్నిధి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు డా॥ పాలపర్తి డేవిడ్ రాజు గారికి 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు



తోకల యల్లయ్య యాదవ్
అఖిల భారత యాదవ సంఘ నాయకులు
తంగిరాలపల్లి, పెద్దారవీడు(మం)

నూతన సంవత్సర శుభాకాంక్షలు

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రియతమ నేత, ఎర్రగొండపాలెం శాసనసభ్యులు, డా॥ పాలపర్తి డేవిడ్ రాజు గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



గుమ్మా గురవయ్య
టీడీపి మండల ప్రధాన కార్యదర్శి, త్రిపురాంతకం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రియతమ శాసనసభ్యులు, డా॥ పాలపర్తి డేవిడ్ రాజు గారికి నియోజకవర్గ ప్రజలకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



మాకం సుందరరావు
ఎంపిపి, పుల్లలచెరువు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

అభివృద్ధి ప్రదాత, కార్యకర్తలకు అండగా నిలిచే మా శాసనసభ్యులు, డా॥ పాలపర్తి డేవిడ్ రాజు గారికి నూతన సంవత్సరశుభాకాంక్షలు



ద్వారకచర్ల అంజిరెడ్డి
గ్రామ కమిటీ అధ్యక్షులు,
కవలకుంట్ల, పుల్లలచెరువు(మం)

నూతన సంవత్సర శుభాకాంక్షలు

మా అభిమాన నేత, ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు, డా॥ పాలపర్తి డేవిడ్ రాజు గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



లింగాల అబ్రహం
మాజీ సర్పంచ్, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి
తంగిరాలపల్లి, పెద్దారవీడు(మం)

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రియతమ నేత, ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు, డా॥ పాలపర్తి డేవిడ్ రాజు గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు...



వేముల కిష్టయ్య
సర్పంచ్, పుల్లలచెరువు

Wish you a Happy New Year

ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు, డా॥ పాలపర్తి డేవిడ్ రాజు గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



బోగెం పుల్లయ్య
వాల్మీకి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
టీడీపి పట్టణ కార్యదర్శి, పెద్ద దోర్నాల

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎర్రగొండపాలెం శాసనసభ్యులు, డా॥ పాలపర్తి డేవిడ్ రాజు గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఈదర మల్లయ్య
టీడీపి మండల నాయకులు, పెద్ద దోర్నాల

నూతన సంవత్సర శుభాకాంక్షలు

నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రియతమ శాసనసభ్యులు, డా॥ పాలపర్తి డేవిడ్ రాజు గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఊట్ల సీతారామయ్య
టీడీపి మండల అధ్యక్షులు, త్రిపురాంతకం

Wish you a Happy New Year

ప్రియతమనేత, ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు, డా॥ పాలపర్తి డేవిడ్ రాజు గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



కంచర్ల సత్యనారాయణ గౌడ్
మాజీ సర్పంచ్, ఎర్రగొండపాలెం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఆదర్శనేత,ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు, డా॥ పాలపర్తి డేవిడ్ రాజు గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



పయ్యావుల ప్రసాదు
మండల టీడీపి నాయకులు, పుల్లలచెరువు

గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు

2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు

నిరంతర శ్రామికుడు, మా ప్రియతమ
గిద్దలూరు శాసనసభ్యులు
శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి గారికి,
నియోజకవర్గ ప్రజలకు, నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు



కర్నాటి మోహన్‌రెడ్డి
సర్పంచ్, పందిళ్ళపల్లి, శ్రీ కామ్యమూల్ డైరెక్టర్,
బేస్తవారిపేట (మం)



నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఆదర్శనేత, డైనమిక్ లీడర్, గిద్దలూరు
నియోజకవర్గ శాసనసభ్యులు
శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి గారికి
నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు



తిగిరెడ్డి భూపాల్‌రెడ్డి
సర్పంచ్ చెట్టిచెర్ల,
తిగిరెడ్డి పెద్దగాలిరెడ్డి సేవా సొసైటీ, బేస్తవారిపేట(మం)

నూతన సంవత్సర శుభాకాంక్షలు

మా అభిమాన నేత, గిద్దలూరు
నియోజకవర్గ శాసనసభ్యులు
శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి గారికి
నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర
మరియు సంక్రాంతిశుభాకాంక్షలు



సత్యేలి కృష్ణయాదవ్
టిడిపి మండల ప్రధానకార్యదర్శి, బేస్తవారిపేట
ప్రొ. మహేష్ హోటల్, మహేష్ లాడ్జి, బేస్తవారిపేట

నూతన సంవత్సర శుభాకాంక్షలు

మా ప్రియతమ నాయకులు,
గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు
శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి గారికి
నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...



వెన్నా భాస్కర్‌రెడ్డి
కాంట్రాక్టర్, పెద్దఓబినేనిపల్లి, బేస్తవారిపేట (మం)

నూతన సంవత్సర శుభాకాంక్షలు

మా అభిమాన నేత,
గిద్దలూరు నియోజకవర్గ
శాసనసభ్యులు
శ్రీ ముత్తుముల
అశోక్‌రెడ్డి గారికి
నియోజకవర్గ ప్రజలకు
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు



కె. గోవిందమ్మ
సర్పంచ్, మోక్షగుండం,
బేస్తవారిపేట మండలం



నర్రా వెంకటరెడ్డి
టిడిపి నాయకులు,
మోక్షగుండం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

మా అభిమాన నాయకుడు, ఎమ్మెల్యే
శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి గారికి
ఆకవీడు ప్రజలకు నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు



సూరా రామలక్ష్మమ్మ
సర్పంచ్ ఆకవీడు, రాచర్ల మండలం,
సూరా పాండురంగారెడ్డి
టిడిపి నాయకులు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

2018
డైనమిక్ ఎమ్మెల్యే
శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి గారికి
మరియు రాచర్ల మండల ప్రజలకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు



గోపిరెడ్డి జీవనేశ్వరరెడ్డి
మండల టిడిపి అధ్యక్షులు,
పలుగుంటిపల్లి, రాచర్ల మండలం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి
పరుస్తున్న మా అన్న ఎమ్మెల్యే
శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి గారికి
నూతన సంవత్సర శుభాకాంక్షలు



సూరా పాండురంగారెడ్డి
మండల జన్మభూమి కమిటీ సభ్యులు,
ఓబులరెడ్డిపల్లి, రాచర్ల మండలం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

గిద్దలూరు నియోజకవర్గ ఆశాకిరణం
మా ప్రియతమ నాయకులు
శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి గారికి
నూతన సంవత్సర శుభాకాంక్షలు



ముత్తుముల నరసమ్మ
సర్పంచ్, కాలువపల్లి, రాచర్ల (మం)
ముత్తుముల రాజశేఖర్‌రెడ్డి
టిడిపి నాయకులు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

మా ప్రియతమ నాయకులు, అభివృద్ధి ప్రదాత
శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి గారికి
నియోజకవర్గ ప్రజలకు
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...



రావూరి జనార్ధన్‌రావు
కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ అధ్యక్షులు- కంభం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

పేదల పాలిట పెన్నిధి, అభివృద్ధి ప్రదాత
శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి గారికి
కంభం మండల ప్రజలకు
శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...



తోట శ్రీనివాసులు
కంభం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

డైనమిక్ లీడర్, నిరంతరం ప్రజాసేవకులు
శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి గారికి
కంభం సబ్ డివిజన్ వినియోగదారులకు
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...



కె.శ్రీనివాసరెడ్డి
విద్యుత్ ఎ.డి.ఈ, కంభం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

అభివృద్ధి ప్రదాత, మా ప్రియతమ నాయకులు
శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి గారికి
మరియు కంభం మండల ప్రజలకు
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...



సి.హెచ్.విద్యాసాగర్
ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్, చిన్నకంభం

నూతన సంవత్సర శుభాకాంక్షలు 2018

అభివృద్ధి ప్రదాత,
మా ప్రియతమ నాయకులు
శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి గారికి
మరియు కంభం మండల ప్రజలకు
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...



గని గాలెయ్య
యంపిడిఓ, కంభం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

నాలుగు కాపు కళ్యాణ మండపాలను
మంజూరు చేసిన మా
డైనమిక్ శాసనసభ్యులు, అభివృద్ధి ప్రదాత
శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి గారికి
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...



పులి వెంకట విజయ భాస్కర్
శ్రీ శ్రీనివాస ఎయిడెడ్ పాఠశాల కరస్పాండెంట్
కందులాపురం, విద్యానగర్, రైల్వేస్టేషన్ దగ్గర
ఆల్ ఇండియా కాపు ఫెడరేషన్ ఉద్యోగ సంఘ ఉపాధ్యక్షులు

పర్చూరు మండలంలో సుప్రీంకోర్టు జడ్జి పర్యటన

- పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవం
- శ్రీవారి పుట్ట వద్ద పూజలు

పర్చూరు, డిసెంబర్, 31 : సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు ఆదివారం మండలంలో పర్యటించారు. ముందుగా పర్చూరు, నాగులపాలెం, ఉప్పుటూరు పొలిమేరలో వేంచేసిన శ్రీవారి పుట్ట వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత వీ రికి ఆలయ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, అధ్యక్ష, కార్యదర్శులు, ఆలయ కమిటీ పాలక వర్గ సభ్యులు పూర్ణకుంభంతో ఆలయంలోకి ఘనస్వాగతం పలి కారు. అనంతరం జడ్జి కుటుంబ సభ్యులు పుట్టలో పాలు పోసి, సుబ్రహ్మణ్యస్వామి, ఆంజనేయస్వామివార్ల దేవస్థానంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నాగులపాలెం గ్రామంలో ఎన్ఆర్ఐలు డాక్టర్ ముద్దన హరిబాబు, రాణి దంపదుల ఆర్థిక సహకారంతో రూ.9 లక్షల వ్యయంతో ఆధునికీకరించిన ఏటీఎం, ఆర్వోప్లాంట్‌ను జడ్జి ప్రారంభించారు. అలాగే కొల్లావారిపాలెం గ్రామంలో ప్రభుత్వం, ఎన్ఆర్ఐల సంయుక్త ఆధ్వర్యంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి ఎంజీ ప్రియదర్శిని, స్థానిక న్యాయమూ ర్తి మహ్మద్ నజీర్ ఉల్ఇన్, చీరాల డీఎస్పీ డాక్టర్ ప్రేమ్ కాజల్, ఇంకొల్లు సీఐ శేషగిరిరావు, ఎస్సై వి.రాంబాబు, సర్పంచ్ కొల్లా గంగా భవానీ, మాజీ జడ్పీటీసీ సభ్యుడు కొల్లా సుభాష్‌బాబు, పోట్రు శోభన్, కాల్వ సత్యనారాయణ, కొల్లా నరేంద్రకుమార్, మువ్వల సుబ్రహ్మణ్యం, మువ్వల అప్పారావు, కొల్లా చంద్రం, పోట్రు శోభన్, కోటా శ్రీనివాసరావు, అడ్డగడ్డ సతీష్ తదితరులు పాల్గొన్నారు. కాగా, గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొగించి, ప్రజలకు తాగు, సాగునీరు అందించాలని నల్లమడ రైతు సంఘం నాయకుడు నరిశెట్టి ఆచార్యులు జడ్జికి నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు.



పుట్ట వద్ద కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేస్తున్న జడ్జి నాగేశ్వరరావు

చంద్రబాబు పేదల పక్షపాతి

చీరాల, డిసెంబర్ 31 : సీఎం చంద్రబాబు పేదల పక్షపాతని, ఇచ్చిన హామీల అమలులో అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులు ముంజేటి తిరుపతిరావు, కుక్కల తిరుపతమ్మలకు ఆదివారం కొత్తపేటలోని తన నివాసంలో ఆమె అందజేశారు.

రేపటి నుంచి జన్మభూమి సభలు

ఇంకొల్లు, డిసెంబర్ 31 : మండలంలోని గ్రామాల్లో మంగళవారం నుంచి జన్మభూమి సభలు జరుగుతాయని ఇంచార్జి ఎంపీడీవో స్వరూపారాణి ఒక ప్రకటనలో తెలిపారు. 2న భీమవరం, 3న కొణికి, దుద్దుకూరు, 4న గంగవరం, 5న ఇడుపులపాడు, 6న నక్కలపాలెం, సూదివారిపాలెం, 7న పావులూరు, 8న నాగండ్ల, 9న వంకాయలపాడు, సుబ్బారెడ్డిపాలెం, 10న పూసపాడు, 11న ఇంకొల్లులోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల ఆవరణలో సభలు జరుగుతాయని వివరించారు.

ఆంజనేయ స్వామి గుడిలో
నేడు ఎమ్మెల్యే ఏలూరి పూజలు

ఇంకొల్లు, డిసెంబర్ 31 : నూతన సంవత్సరం సందర్భంగా పావులూరి పొలిమేర ఆంజనేయ స్వామి గుడిలో సోమవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పూజలు నిర్వహిస్తారని టీడీపీ మండల అధ్యక్షుడు హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.

సీపీఎం ఆధ్వర్యంలో శ్రమదానం

ఇంకొల్లు, డిసెంబర్ 31 : సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్టాండులో శ్రమదానం నిర్వహించారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో జిల్లా 12వ రాష్ట్రమహాసభలు జరుగనున్న సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఆ పార్టీ నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు తెలిపారు.

కన్నుల పండువగా షిర్డిసాయి నగరోత్సవం

చీరాల, డిసెంబర్ 31 : షిర్డిసాయిబాబా నగరోత్సవం ఆదివారం చీరాల పట్టణ మున్సిపల్, కొత్తపేట పంచాయతీ పరిధిలో కన్నుల పండువగా జరిగింది. వేల మంది సాయిభక్తులు నగరోత్సవం పాల్గొన్నారు. వేటపాలెం మండలం నాయినిపల్లి వద్ద అక్కాయిపాలెం, కఠారివారిపాలెం మధ్య చీరాలకు 8 కిలోమీటర్ల దూరంలో శ్రీ షిర్డిసాయి సేవాశ్రమంలో 59 అడుగులు గల సాయి స్తూపం, దానిపై 62 అడుగులు ఎత్తుగల సాయి స్తూపం ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా ముందుగా చీరాల, వేటపాలెం మండల పరిధిలో నగరోత్సవం నిర్వహించారు. అమ్ముల సాంబశివరావు పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి.

రాజేంద్రప్రసాద్ మృతి తీరని లోటు

చీరాల, డిసెంబర్ 31 : మాజీ ఎంపీపీ గుద్దంటి రాజేంద్రప్రసాద్ మృతి తీరని లోటని ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మండలంలోని ఈపురుపాలెంలో రాజేంద్రప్రసాద్ సంతాప సభ ఆదివారం నిర్వహించారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చీరాల, డిసెంబర్ 31 : ఏపీటీఎఫ్ 2018 క్యాలెండర్ ఆదివారం ఎమ్మెల్యే ఆమంచి తన నివాసంలో ఫెడరేషన్ ప్రతినిధులతో కలసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రతనిధులు నూకతోటి వర్ధన్, కె.మస్తాన్‌రావు, ఎ.శ్రీనివాస్, చిక్కా రవి, సిహెచ్ శ్రీను, జీవీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

మార్టూరు, డిసెంబరు 31 : రాజుపాలెం గ్రామంలో పేకాట ఆడుతున్న 15 మందిని ఆదివారం అరెస్ట్ చేసి, రూ. 1,10,110 , 18 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు.

ప్రిన్సిపల్ రేవతికి సన్మానం

చీరాల, డిసెంబర్ 31 : వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు జాగర్లమూడి రేవతి ఉద్యోగ విరమణ సందర్భంగా ఆదివారం కళాశాల ఆడిటోరియంలో సన్మాన కార్యక్రమం జరిగిది. ముఖ్య అతిథిగా హాజరైన బాయ్ ప్రధానకార్యదర్శి పున్నయ్య చౌదరి మాట్లాడుతూ ప్రిన్సిపల్‌గా రేవతి పదవికే వన్నెతెచ్చారన్నారు. అనంతరం రేవతి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అడ్డగడ వేణుగోపాల్, అధ్యాపకులు, పలువురు పురప్రముఖులు పాల్గొన్నారు.

అవార్డుపై హర్షం

చినగంజాం, డిసెంబర్ 31: జాతీయ యువత అవార్డుకు ఎంపికైన కె.నాగశ్రావణ్‌కు దివ్యాంగులు ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాజకీయంలో యువతను భాగస్వాములను చేసినందుకు అవార్డు వరించిందన్నారు.











సీఎం పర్యటనకు భారీ ఏర్పాట్లు

(మూడో పేజీ తరువాయి)

శిద్దా రాఘవరావు, కలెక్టర్ వినయ్‌చంద్, ఎస్పీ సత్య ఏసుబాబు తదితరులు ఆదివారం సాయంత్రం అక్కడి ఏర్పాట్లను మరోసారి పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 2నుంచి 11వ తేదీ వరకు జరగనున్న జన్మభూమి-మాఊరు ఐదవ విడత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దర్శి నుంచి ప్రారంభించనున్న విషయం విదితమే. దర్శి పట్టణం మంత్రి శిద్దా రాఘవరావు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ కేంద్రం కావడంతో ప్రస్తుత కలెక్టర్ వినయ్ చంద్ జిల్లాకు వచ్చాక సీఎం జిల్లా పర్యటన ఇదే ప్రథమం. దీంతో అటు మంత్రి శిద్దా, ఇటు కలెక్టర్ వినయ్‌చంద్‌లు ప్రత్యేక దృష్టి పెట్టి ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో దర్శికి హెలికాప్టర్‌లో చేరుకొనే సీఎం అన్ని కార్యక్రమాలు ముగించుకొని సాయంత్రం ఐదు గంటలకు వెళ్లిపోతారు. ఈ మధ్యలో మూడు గంటల పాటు క్షణం తీరిక లేకుండా షెడ్యూల్ రూపొందించినట్లు సమాచారం. జన్మభూమి మార్గదర్శకాల ప్రకారం సభ నిర్వహణతో పాటు భారీగా ప్రారంభోత్సవాలు, అలాగే సీఎంకు ఘనస్వాగతం పలికేలా చేస్తున్నారు. హెలిప్యాడ్‌లో దిగే సీఎం నేరుగా సభాస్థలికి వచ్చేలోపు మార్గమధ్యలో గ్రామీణ క్రీడా పోటీలు నిర్వహించడంతో పాటు గంగిరెద్దుల ప్రదర్శన, ఇతర కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. సభా ప్రాంగణం అయిన మోడల్ స్కూలు ఆవరణలో 20 ప్రభుత్వ శాఖల స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తుండగా వాటిని సీఎం సందర్శిస్తారు. అలాగే నియోజకవర్గంలో సుమారు రూ. 200 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పథకాలకు ప్రారంభోత్సవాలకు సంబంధించి శిలాఫలకాలను ఆవిష్కరించిన అనంతరం జన్మభూమి సభ నిర్వహిస్తారు. అదే వేదికపైనుంచి బహిరంగ సభ ప్రసంగం చేస్తారు.ఆ కార్యక్రమం రాష్ట్రం అంతటా గ్రామ, గ్రామాన ప్రత్యక్ష ప్రసారం కానుంది. మోడల్ స్కూలులో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఒక వైపు ప్రభుత్వ



పథకాల లబ్ధిదారులు, మరో వైపు టీడీపీ కార్యకర్తలు సుమారు 30వేల మందికి పైగా అంచనా వేసి తదనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. టీడీపీ యువ నాయకులు శిద్దా సుధీర్‌కుమార్ ఆదివారం ఉదయం ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే మంత్రి శిద్దా రాఘవరావు, కలెక్టర్ వినయ్ చంద్, ఎస్పీ సత్యఏసుబాబులు ఆదివారం దర్శిలో పర్యటించారు. హెలిప్యాడ్, సభ జరిగే ప్రాంగణం, గ్రామీణ ఆటల పోటీలు నిర్వహించే ప్రాంతాలను పరిశీలించి స్థానిక అధికారులకు తగు సూచనలు చేశారు. మరోవైపు జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతి, ప్రజలకు అందుతున్న లబ్ధి వివరాలను సమగ్ర నివేదిక రూపంలో ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి అందించేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. అలాగే జిల్లా అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలు, గతంలో సీఎం ఇచ్చిన హామీలతో పాటు ప్రస్తుతం జిల్లా ప్రజానీకం ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను కూడా ముందుగానే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంలో యంత్రాంగం ఉన్నట్లు సమాచారం.

పర్యటన వివరాలు ఇలా..

మొత్తం కార్యక్రమం 4.20 గంటలు

ఒంగోలు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శి పర్యటన సుమారు 4.20 గంటల పాటు జరగనుంది. మధ్యాహ్నం 12.40 గంటలకు దర్శి చేరుకొనే ముఖ్యమంత్రి సాయంత్రం ఐదు గంటలకు తిరిగి వెళ్లనున్నారు. మొత్తం కార్యక్రమం దర్శిలోనే కాగా మధ్యాహ్నం 2గంటల నుంచి 4.30గంటల వరకు జన్మభూమి సభకు హాజరవుతారు. అంతకు ముందు జన్మభూమి సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గులు, గ్రామీణ క్రీడల పోటీలను తిలకిస్తారు. ఆ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం షెడ్యూల్ ప్రకటించింది. ఆ ప్రకారం కార్యక్రమం ఇలా...

- మధ్యాహ్నం 12.40గంటలకు: దర్శిలోని హెల్‌ప్యాడ్‌కు వస్తారు
- 12.45 గంటలకు: హెలిప్యాడ్ నుంచి బయలుదేరుతారు
- 12.50గంటలకు: జన్మభూమి సాంస్కృతిక కార్యక్రమాల వద్దకు వస్తారు
- 12.50 నుంచి 1గంట వరకు: ముగ్గులు, గ్రామీణ పోటీలు తిలకిస్తారు
- 1.10 గంటలకు : మోడల్ స్కూలుకు చేరుకుంటారు
- 1.10నుంచి 1.30 వరకు: స్టాల్స్ సందర్శన 1.30 నుంచి 2గంటల వరకు: వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు
- 2 నుంచి4.30 గంటల వరకు: జన్మభూమి- మాఊరు కార్యక్రమం
- 4.45 గంటలకు: సభా ప్రాంగణం నుంచి బయలు దేరుతారు
- 4.50 గంటలకు : హెలిప్యాడ్‌కు చేరుకుంటారు
- 5.00 గంటలకు: హెలికాప్టర్‌లో తిరిగి వెళ్తారు

రేషన్ కార్డుల పండగ

ఒంగోలు నగరం, డిసెంబర్ 30 : జిల్లాలో వచ్చే నెల 2 నుంచి ప్రారంభం కానున్న ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పెద్దఎత్తున రేషన్ కార్డుల పంపిణీ జరగనుంది. పౌరసరఫరాల శాఖ అధికారులు ఇందుకు సంబంధించి చేస్తున్న కసరత్తు తుది దశకు చేరుకుంది. అందిన సమాచారం మేరకు ఈ విడత జిల్లావ్యాప్తంగా 30వేల కుటుంబాలకు రేషన్ కార్డులు అందనున్నాయి.

ప్రభుత్వం గత ఏడాది జనవరిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో రేషన్ కార్డులను పంపిణీ చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ రేషన్ కార్డులు కోరుతూ 37వేల వరకూ తహసీల్దార్‌లకు దరఖాస్తులు అందాయి. వీటిపై తహసీల్దార్‌లు విచారణ నిర్వహించి అర్హుల వివరాలను ప్రభుత్వానికి పంపారు. రాష్ట్ర స్థాయి అధికారులు వాటి వడపోత కార్యక్రమం చేపట్టారు. అది ప్రస్తుతం తుది దశకు చేరుకోగా జిల్లాలో తెల్ల రేషన్ కార్డులకు అర్హత సాధించిన కుటుంబాల సంఖ్య 30వేల వరకూ ఉండొచ్చని తెలుస్తోంది. వీరి వివరాలను రాష్ట్ర స్థాయి అధికారులు నేడో, రేపో జిల్లాకు పంపించే అవకాశం ఉంది. వాటిని వెంటనే ఇక్కడ ముద్రించి కార్డుదారులకు పంపిణీ చేయనున్నారు.

జిల్లాలో 9.75లక్షలకు చేరనున్న తెల్లకార్డుల సంఖ్య

జిల్లాలో ఇప్పటి వరకూ 9.45 లక్షల తెల్ల రంగు రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రస్తుత జన్మభూమిలో ఇవ్వనున్న 30వేల కార్డులను కలుపుకుంటే ఆ సంఖ్య 9.75లక్షలకు చేరనుంది. ప్రభుత్వం ప్రతి సంక్షేమ కార్యక్రమానికీ రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటుండటంతో వీటి కోసం ఏటా డిమాండ్ పెరుగుతోంది. నిబంధనల ప్రకారం ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే సామాజిక పింఛన్ అందుతుంది. దీంతో భార్యాభర్తలు వేర్వేరుగా కార్డులు తీసుకుంటున్నారు. దీంతో కార్డుల సంఖ్య పెరుగుతోంది.

నేటి నుంచి నుంచి ఎమ్మార్పీఎస్ దీక్షలు

ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 31 : ఎస్సీ వర్గీకరణపై అన్ని రాజకీయ పార్టీలు నోరు విప్పాలని, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర మాజీఅధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం ఒంగోలులోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేపడుతున్న దీక్షకు మద్దతుగా ఈనెల 1 నుంచి 5వ తేదీ వరకు ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యాలయాల వద్ద, మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలలో దీక్షలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్నందున అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళి బిల్లు ప్రవేశపెట్టాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్గీకరణ కోసం అసెంబ్లీ తీర్మానం ప్రవేశ పెట్టి, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళాలని డిమాండ్ చేశారు. వైస్సార్పీ అధినేత వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఎస్సీ వర్గీకరణపై నోరు విప్పాలని, మాదిగల న్యాయమైన డిమాండ్‌కు మద్దతు ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీ ఎస్‌నాయకులు, టి. ఆనంద్ మాదిగ, కొమ్ము సుజన్ మాదిగ పలువురు పాల్గొన్నారు.

బీరు వేస్ట్ లిక్విడ్‌తో పాడి పశువులు గుల్ల

క్షీణిస్తున్న పశువుల ఆరోగ్యం

ఒక ఈతకే పరిమితం అవుతున్న పాడి పశువులు...

కొన్ని సందర్భాలలో వికటించి మృత్యువాత

పశువులపై ఆల్కాహాల్ ప్రభావం...

అద్దంకి, డిసెంబర్ 31 : పాడి పశువులను పీల్చి పిప్పి చేస్తున్నారు.... అధిక పాల దిగుబడి కోసం ఆశపడి పశు పోషకులు బీరు వేస్ట్ లిక్విడ్‌ను తాపుతున్నారు. దీని ద్వారా పాడి పశువులలో కార్బోహైడ్రేట్స్ పెరగటం వల్ల పాల దిగుబడి ఎక్కువగా వస్తోంది. అదే సమయంలో ప్రోటీన్‌లు సరిపడా లేకపోవటంతో పశువులు క్షీణిస్తున్నాయి. మరలా పునరుత్పత్తి(ఈత) కు పనికి రాకుండా పోతున్నాయి. దీంతో మండీకి తెగనమ్ముతున్నారు. పశు గ్రాసం కొరత నేపథ్యంలో అత్యధిక శాతం పశు పోషకులు తక్కువ ధరకు వచ్చే బీరు వేస్ట్ లిక్విడ్ ను తాపుతున్నారు. దీని ద్వారా పాల దిగుబడి గననీయంగా పెరుగుతున్నది. గేదెలలో 30 శాతం వరకు పాల ఉత్పత్తి పెరుగుతున్నట్లు పశుపోషకులు అభిప్రాయపడుతున్నారు. పాడి ఆ వులలో 40 శాతం వరకు పాల ఉత్పత్తి పెరుగుతున్నట్లు అంచనా.. దీంతో



బీరు వేస్ట్ లిక్విడ్‌ను తాగుతున్న పాడి ఆవులు

పట్టణ ప్రాంతాలతో పాటు పశు గ్రాసం కొద్దో గోప్పో అందుబాటు లో ఉండే గ్రామాలలో కూడా వినియోగం ఎక్స్కువవుతోంది.

బీరు, ఆల్కాహాల్ తయారు సమయంలో వచ్చే వ్యర్థాలను గతంలో జనసంచారం లేని సుదూర ప్రాంతాలకు తీసుకు వెళ్ళి డంప్ చేసే వారు. ఎక్కువ కాలం పులిసి ఉండటంతో దుర్వాసన మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న దృష్టా జనసంచారం లేని ప్రాంతాలలో పారబోసే వారు. అ యితే ఇప్పుడు ఆ వేస్ట్ కాస్తా పాడి పశువులకు దాణాగా ఉపయోగపడుతున్నది. లిక్విడ్ రూపంలో ఉండే వ్యర్థ పదార్థాలను ట్యాంకర్ల ద్వారా డైయిరీ ఫారం ల వద్ద కు తీసుకు వచ్చి డ్రమ్ములలో నింపుతున్నారు. బీరు తయారీ సమయంలో వచ్చే వ్యర్థాలు కావటంతో ఆల్కాహాల్ శాతం కూడా కొంత మేర ఉంటుంది. దీనిని తాగిన పశువులకు కూడా కొంత మేర మత్తు కూడా వచ్చే అవకాశం లేక పోలేదని పలువురు పశు వైద్యులు అభిప్రాయపడుతున్నారు. కొద్ది మేర మత్తు ఉండటంతో పశువులు తాత్కాలికంగా ఉల్లాసంగా ఉన్నట్లు కనిపిస్తాయని, అదే సమయంలో కార్బో హైడ్రేట్స్ పెరగటం ద్వారా పాల దిగుబడి పెరుగుతుందని పశువైద్యులు అభి ప్రాయపడుతున్నారు. పాడి పశువులలో కార్బో హై డ్రేట్స్ ఎ క్కువగా పెరగడం ద్వారా శరీరంలోని అవయవాలు క్షీణించడం ప్రారంభమవుతుంది. దీంతో కొద్ది కాలానికే పశువులలో ప్రొటీన్‌లు తగ్గి క్షీణ దశకు చేరతాయి. పాడి ఆగి పోయిన తరువాత మళ్లీ ఎదకు రావడం తగ్గిపోతుంది. కొన్ని సందర్భాలలో తరచూ ఎదకు వచ్చి కట్టు నిలవకుండా ఉన్న సందర్భాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. దీంతో ఒ కే ఈతకు పాడి పశువు పరిమితమవుతున్నది. ఈ ప్రభావంతో పాడి గేదెల కంటే పాడి ఆవుల పై మరింత ఎ క్కువ చూపిస్తున్నది.

ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రభావం

బీరు వేస్ట్ లిక్విడ్ తాగే పశువుల నుంచి వచ్చే పాలను తాగే ప్రజల ఆరోగ్యంపై కూడా కొంత ప్రభావం చూపుతుందని వైద్యులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆల్కాహాల్ శాతం కొంతమేర ఉండటం, ఎ క్కువ రోజులు పులియబెట్టడంతో దుర్వాసన కూడా వస్తున్నది. బీరు వేస్ట్ లి క్విడ్ ను డ్రమ్ములలో నిల్వ ఉంచిన ప్రాంతంలో దుర్వాసనతో స్థానికులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. అ దే సమయంలో పశువుల నుండి వచ్చే పేడ, మూత్రం కూడా భరించరాని దుర్వాసన వెదజల్లుతున్నది. ప్రజల ఆరోగ్యం, పశువుల ఆరోగ్యానికి హానికరంగా ఉన్న బీరు వేస్ట్ లిక్విడ్ వినియోగం విచ్చల విడిగా సాగుతున్నా ఏ ఒక్క శాఖ అధికారైనా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బీరు వేస్ట్ లిక్విడ్ వినియోగించే పశు పోషకులు, రవాణా చేసే దళారులు, అమ్మకాలు చేస్తున్న బీరు, మద్యం తయారీ ఫ్యాక్టరీ దారులపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



డ్రమ్ముల నిండా ఉన్న బీరు లిక్విడ్ వేస్ట్

పశువుల ఆరోగ్యం క్షీణిస్తుంది

-డాక్టర్ వెంకటరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్, పశు సంవర్ధక శాఖ దర్శి

పాడి పశువులకు బీరు వేస్ట్ లిక్విడ్ ను తాగించడం ద్వారా వాటి ఆరోగ్యం క్షీణిస్తున్నది. పశువులలోని కార్బోహైడ్రేడ్స్ పెరిగి పాలుగా మారి ఎక్కువ ఉత్పత్తి వస్తుంది. అ దే సమయంలో ప్రోటీన్‌లు పూర్తిగా తగ్గిపోయి తదుపరి పునరుత్పత్తికి ఆవకాశం లేకుండా పోతున్నది. కట్టు నిలవక తరచు ఎదకు వచ్చే అవకాశం ఉంది. బీరు తయారు చేసే సమయంలో వచ్చే వ్యర్థాలు అయినందున ఆల్కాహాల్ శాతం కొద్ది మేర ఉండే అవకాశం ఉంది.

టెక్నాలజీతో మెరుగైన పోలీస్ సేవలు

- ఒకటీ రెండు సంఘటనలు మినహా మెరుగైన పోలీసింగ్
- గతంతో పోల్చుకుంటే పది శాతం నేరాల పెరుగుదల
- జిల్లాలో నేరం చేయాలంటే భయపడాల్సిందే
- ఎస్పీ సత్యఏసుబాబు వెల్లడి



మాట్లాడుతున్న ఎస్పీ సత్యఏసుబాబు, ఏఎస్పీ ఉదయరాణి, డీఎస్పీ మరియదాసు

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబర్ 31 : గతేడాది అందుబాటులోకి వచ్చిన ఆధునిక పరిజ్ఞానంతో పోలీసు శాఖ మెరుగైన సేవలు అందించిందని, ఇదే స్ఫూర్తితో నూతన సంవత్సరంలో మరింతగా సేవలను అందిస్తామని ఎస్పీ సత్యఏసుబాబు పేర్కొన్నారు. ఒకటి, రెండు, అంశాలు మినహా నేరాల సంఖ్య తగ్గుదల, ట్రాఫిక్ నియంత్రణ, పలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువ అయ్యామన్నారు. ఆదివారం ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత ఏడాది నేరాల నివేదికను వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసు వ్యవస్థను మరింత పెంచినట్లు ఎస్పీ సత్యఏసుబాబు తెలిపారు. 2016లో నేరాలు 58.39శాతం ఉండగా, 2017లో 68.58 శాతం పెరిగినట్లు చెప్పారు. ఈ సంవత్సరంలో జిల్లాలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో నేరం చేయాలంటేనే భయపడాలని, నేరం చేసినా దొరికిపోతామన్న భయం కలిగించేలా పోలీసు శాఖ పనిచేస్తుందని స్పష్టం చేశారు. 2017లో అత్యంత క్లిష్టమైన కేసులను పోలీసుశాఖ సమర్థవంతంగా ఛేదించడంపై సంతృప్తి ఇచ్చిందన్నారు. ప్రజలకు నమ్మకమైన, పారదర్శకమైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూప్‌లో ప్రజలను భాగస్వామ్యం చేసి ఫ్రెండ్లీ పోలీసును ప్రజల్లోకి తీసుకెళ్ళనున్నట్లు ఎస్పీ వివరించారు.

మెరుగైన పోలిసింగ్

విజబుల్ పోలీసింగ్, రాత్రి వేళ పోలీస్ గస్తీ కోసం అధికారుల పర్యవేక్షణలో మానటరింగ్ టీమ్, 2016 కొన్ని కేసుల్లో నేర శాతం తగ్గగా, 2017లో మరికొన్ని పెరిగినట్లు ఎస్పీ సత్యఏసుబాబు తెలిపారు. 2018 సంవత్సరంలో మరిన్ని ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకెళుతున్నట్లు వెల్లడించారు. పోలీస్‌స్టేషన్‌లను అందంగా తీర్చిదిద్దడం, సైబర్‌నేరాలను అరికట్టేందుకు కొత్తగా సైబర్‌క్రైంసెల్స్ ఏర్పాటు, అవార్డు ఫర్ కల్చరల్ ట్రాన్స్‌ఫర్‌మేషన్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే ఏ,బీ,సీ,డీ అవార్డు సాధించే దిశగా ముందుకెళుతున్నట్లు తెలిపారు. మొత్తంగా పోలీసు శాఖ పరిధిలో 2016 ఏడాదిలో 6366 కేసులు నమోదు కాగా, 2017లో 6472 కేసులు నమోదైనట్లు తెలిపారు.

టెక్నాలజీ వినియోగంతో..

ఆధునిక పరిజ్ఞానం ఉపయోగించుకుని ఇప్పటికే ఈ-ఆఫీస్ ద్వారా ఫైళ్ల పరిష్కారం, సీనియారిటీ ఆధారంగా పదోన్నతులు, బాడీ కెమెరాలు, ఒంగోలు నగరంలో సీసీకెమెరాలు ఏర్పాటు, అదేవిధంగా జైల్ రిలీజ్ మానటరింగ్ సిస్టమ్ (జేఆర్ఎంఎస్) ద్వారా ఖైదీల ప్రవర్తన పరిశీలనకు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్పీ తెలిపారు. అదే విధంగా హౌస్ లాకింగ్ సిస్టమ్, క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్ (సీసీటీఎన్ఎస్) అన్నీ డీఎస్పీ, పోలీస్‌స్టేషన్‌లలో అందు బాటులో ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఒంగోలు, చీరాల, కందుకూరు, అద్దంకి, మార్కాపురం, వేటపాలెం, బేస్తవారిపేట, రాచర్ల, కంభం, వై.పాలెంలో సీసీటీవీల మానటరింగ్ ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. నేరాల అదుపునకు పూర్తిస్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుంటామని తెలిపారు. విలేఖరుల సమావేశంలో అడిషనల్ అదనపు ఎస్పీ ఉదయరాణి, డీఎస్పీ మరియదాసు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాత్మకంగా ఛేదించిన కేసులు..

- వేమవరం గ్రామంలో రెండు హత్యలు
- అద్దంకి-రేణంగివరం రోడ్‌లో హత్య పథకాన్ని ఛేదించడం
- కందుకూరు ఐదేళ్ల బాలిక రేప్, హత్య నిందితులను అదుపులోకి తీసుకోవడం
- అద్దంకిలో 234 కిలోల గంజాయి పట్టివేత
- వేటపాలెంలో యువతిని హత్య చేసిన ఆటోడ్రైవర్ కుటుంబం అరెస్ట్
- ఒంగోలు నగరంలో ఇనుమ వ్యాపారి భార్యాభర్తల హత్యలో నిందితుల అరెస్ట్
- ఒంగోలు నగరంలో రూ.3 కోట్లు విలువైన బంగారం దొంగతనం నిందితుల అరెస్ట్
- ఒంగోలులో రూ.2కోట్లు బంగారం, రూ.4లక్షల నగదు దోపిడీ కేసులో పురోగతి
- ఏటీఎం కార్డుల ఛీటింగ్ కేసులో పొదిలి, కనిగిరిలో కేసులో నిందితుల అరెస్ట్
- చీరాల, పర్చూరు పిఎస్‌ల పరిధిలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా అదుపు
- కందుకూరులో ముగ్గురు మహిళలను హత్య చేసిన నిందితుల అరెస్ట్
- పేకాటశిబిరాలను అదుపుచేసి 2,902 కేసుల నమోదు, రూ.61,17,520 పెనాల్టీ వసూలు
- డ్రంక్ అండ్ డ్రైవింగ్‌లో 11,023 కేసులు నమోదు చేయగా, 594 మందికి శిక్ష పడటం, రూ.84,47,700 పెనాల్టీ వసూలు
- రిటైర్డ్ అయిన పోలీసులను జిల్లా పరిధిలో గౌరవించడం
- పోలీసు సిబ్బందికి వారాంతపు సెలవులు
- ప్రతిభ చూపిన పోలీసు సిబ్బందికి ప్రోత్సాహక అవార్డులు అందించడం

ఎంతో సంతృప్తినిచ్చినట్లు ఎస్పీ సత్యఏసుబాబు తెలిపారు.

న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

నూతన సంవత్సరవ వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు జరుపుకోవాలని ఎస్పీ సత్యఏసుబాబు కోరారు. యువత త్రిబుల్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడిపినా, రాత్రి 1గంటల తర్వాత గుంపులుగా రోడ్లపై తిరగకూడదని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదేవిధంగా ప్రజలకు ఇబ్బందికలిగించే విధంగా ప్రవర్తించకూడదన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణకు పోలీసు అధికారులతోపాటు క్షేత్రస్థాయి సిబ్బంది కూడా బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

12నుంచి పాఠశాలలకు సంక్రాంతి సెలవులు

ఒంగోలు విద్య, డిసెంబర్ 31: ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలలోని అన్ని పాఠశాలలకు జనవరి 12 నుంచి 20వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటిస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. మొదట జనవరి 11 నుంచి 20తేదీ వరకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నేపథ్యంలో పాఠశాలలకు 12 నుంచి సెలవులు ప్రకటించింది. 21వ తేదీ ఆదివారం కనుక 22న పాఠశాలలు పునఃప్రారంభమవుతాయి.

హైదరీక్లబ్‌లో బంకా మెమోరియల్ చెస్ పోటీలు

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబర్ 31: ఒంగోలులోని హైదరీ క్లబ్ మాజీ కార్యదర్శి బంకా ప్రకాశరావు మెమోరియల్ చెస్ పోటీలను ఆదివారం ఆ క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం క్లబ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు చెస్‌హౌస్ ప్రతినిధి ఎంవీ.రమణారెడ్డి అధ్యక్షత వహించారు. క్లబ్ సెక్రటరీ వెంకటరెడ్డి మాట్లాడుతూ బంకా ప్రకాశరావు క్లబ్ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. అదేవిధంగా తహసీల్దారుగా విధి నిర్వహణలో నిబద్ధతతో, చిత్తశుద్ధితో నిజాయితీగా పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన జ్ఞాపకాలు చిరస్మరణీయమన్నారు. అనంతరం హైదరీ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బి.వెంకటసుబ్బయ్య, కె.శ్యామ్, సుబ్రమణ్యేశ్వరరావు, శంకర్, డాక్టర్ రమేష్, శ్రీమన్నారాయణ పలువురు పాల్గొన్నారు.



పోటీలో పాల్గొన్న క్లబ్ ప్రతినిధులు

కబ్జా కోరల్లో కుందేరు

- కోట్ల విలువ చేసే భూమి పరాధీనం
- ఒకరిని చూసి మరొకరు ఆక్రమణలకు సిద్ధం
- యథేచ్ఛగా ఇళ్ల నిర్మాణం
- మిన్నకున్న అధికారులు



కుందేరు ఒడ్డున కబ్జాకు మెరకలు తోలిన దృశ్యం



కుందేరు స్థలంలో ఆక్రమిత నిర్మాణాలు

చీరాల, డిసెంబర్ 31 : కుందేరు పోరంబోకు స్థలం ఆక్రమణకు గురవుతోంది. ఒకరిని చూసి మరొకరు ఆక్రమణలకు తెగబడుతున్నారు. ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ నుంచి చీరాల, వేటపాలెం మండలాల పరిధిలో కుందేరు ఉంది. దీనికి ఓ వైపు చీరాల మున్సిపాలిటీ, చీరాల మండలం మరో వైపు వేటపాలెం మండల పరిధిలోని గ్రామాలు ఉన్నాయి. కుందేరుకు ఇరువైపులా పేరాల- వాడరేవు రోడ్డు నుంచి చీరాల, కొత్తపేట, రామకృష్ణాపురం, లక్ష్మీపురం, అక్కాయిపాలెం పంచాయతీ పరిధిలో పలు చోట్ల స్థలాన్ని కబ్జా చేశారు. కొన్ని చోట్ల సిమెంట్ ఇటుకల తయారీదారులు కుందేరు స్థలంలోకి చొచ్చుకువస్తున్నారు. కోత మిషన్ల నిర్వాహకులు కుందేరు స్థలాన్ని సొంత భూమిలా వినియోగించుకోవడమే కాక కొందరు బౌండరీలు ఏర్పాటు చేసుకొంటున్నారు. చీరాల, కొత్తపేట, లక్ష్మీపురం, రామకృష్ణాపురంల పరిధిలో కుందేరు స్థలంలో పక్కా ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. స్వతహాగా ఇళ్లులేని వారు కొందరైతే పనిలో పనిగా ముందస్తుగా ఆక్రమించుకుని ఉంటే భవిష్యత్‌లో ఆక్రమణదారులకు కల్పించే రాయితీల్లో తమకు అవకాశం వస్తుందనే ఉద్దేశంతో కబ్జా చేస్తున్న వారు ఉండటం విశేషం. ఈ తతంగమంతా అధికారులు తెలిసినప్పటికీ మిన్నకుండటం విమర్శలకు తావిస్తోంది. ఒకరిని కదిలిస్తే మిగిలిన అందరిపై కూడా చర్యలు తీసుకోవాలి. అలా చేయడం కష్టంగా ఉంటుందనే ఉద్దేశంతో అధికారులు మిన్నకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. అలా వారు చూసీచూడనట్టు వ్యవహరిస్తే ఆక్రమణలను తరువాత తొలగించడం పెద్ద సమ్యగా మారుతుందనటంలో ఎలాంటి సందేహం లేదు.